
తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మహ్మద్ షఫీ అహ్మద్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



గురువారం, 29 జూలై 2024 విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 80 | పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# భగ్గుమన్న 'భారతావని'

## దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనల హోరు

**కోల్‌కతా-సూర్య వాస్తవం**




పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా వైద్య కళాశాలలో జరిగిన ట్రెయినీ వైద్యవిద్యార్థిపై జరిగిన లైంగికదాడి, హత్య ఘటనపై గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఘోరాతి ఘోరమైన ఈ అమానవీయ ఘటన భారత ప్రజల విజ్ఞతను ప్రశ్నిస్తోంది. అన్ని తరగతుల నుంచి ఏదో రూపంలో నిరసన వ్యక్తమవు తోంది. ఇలాంటి దారుణ మారణ కాండపై ఎవరైనా స్పందించాల్సిందే మరి. అలా స్పందిం చిన ప్రజలందరికీ వందనాలు. అయితే ఇక్కడే కొన్ని ప్రశ్నలకు పౌర సమాజం సమాధానాలు వెతుక్కోవాల్సిన అవసర ముంది. ఎందుకంటే ఆగస్టు 15 భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని, దేశ ప్రజలంతా తెల్లదొరల బానిస సంకెళ్లను తెంచుకుని విముక్తి పొందారని ఎంతో సంబరంగా జెండా పండుగ చేసుకుంటున్నారు. కానీ అదే రోజు కోల్‌కతా నగరంలోని ఆర్‌జికార్ వైద్య కళాశాలలో, చదువుల తల్లి మౌమిత అనే వైద్య విద్యార్థిని అర్ధరాత్రి పది మంది మానవ మృగాల చేత లైంగికదాడికి గురై, హత్యగావించబడింది. కళాశాలలో జరుగుతున్న అరాచకాలు, డ్రగ్స్ విక్రయాలు యువతకు హాని చేస్తాయని, వాటిని కట్టడి చేయాలని పైఅధికారులకు ఫిర్యాదు చేయటం వల్లనే ఆమెపై ఇంతటి క్రూరత్వం జరిగిందని మీడియా అం దించిన సమాచారం. మన ప్రజాస్వామ్యం మేడిపండని చెప్పుకోడానికి తప్ప చేయడానికి, పాటించడానికి కాదని మనకు తెలిసినంత ఆ లేత మనసుకు తెలియదు కదా పాపం. 'ఆమె చేసింది కరెక్ట్ కాదంటే ఏమంటారు? అబ్బే, ప్రశ్నించాలండీ, లేకపోతే సమాజం ఏమైపోతుంది? అంటారు. కానీ, నేను నా పిల్లలు జాగ్రత్త. ఏదయినా చూసినా చూడనట్టుండనే నేర్పుతారు ఎక్కువమంది తల్లి దండ్రులు.' ఆడపిల్లల ను రక్షించుకోవాలంటే నేర్పాల్సింది పిరికితనం కాదు, ధైర్యసాహసాలని ప్రతిఒక్కరికీ అర్థం


- మిగతా 2లో..




### ఆ భయానక ఘటన తీవ్రంగా

# కలచివేసింది

**- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** అదో భయానక ఘటన అని.. తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాష్ట్రపతి మాట్లాడుతూ బెంగాల్ ఘటనపై స్పందించారు. అక్కాచెల్లెళ్లు, కుమార్తెలు ఇలాంటి అఘాయిత్యాలకు గురికావడాన్ని ఏ నాగరిక సమాజం అనుమతించబోదన్నారు. అదో భయానక ఘటన అని.. తనను తీవ్రంగా


- మిగతా 2లో..


### ఏపీ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తుల

# ప్రమాణస్వీకారం



**అమరావతి-సూర్య వాస్తవం**

ఏపీ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ వెణుతురుమల్లి గోపాలకఅష్ణారావు ప్రమాణస్వీకారం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ వారితో ప్రమాణం చేయించారు. ఇప్పటి వరకు


- మిగతా 2లో..


### ఓర్వకల్లు, కొప్పర్తికి

# ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు

**- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**




- మిగతా 2లో..


### గుజరాత్‌లో భారీ వర్షాలతో

# 15 మంది మృతి



**గుజరాత్-సూర్య వాస్తవం:** గుజరాత్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. గుజరాత్ లోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు, వరదల వల్ల ఇప్పటివరకు 15 మంది చనిపోయారు. ఆనంద్ లో ఆరుగురు, గాంధీనగర్, మహిసాగర్ లో ఇద్దరు చొప్పున, మోర్బి, వడోదర, ఖేడా, బరూచ్, అహ్మదాబాద్ జిల్లాల్లో కనీసం ఒకరు చొప్పున మరణించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న 23, 870 మందిని మందిని సహాయక బఅందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించగా.. 1,696 మందిని రక్షించారు. అయితే మంగళవారం వర్షం తీవ్రత తగ్గినప్పటికీ.. రాబోయే రోజుల్లో గుజరాత్ లో మరింత వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్లను వేగవంతం చేయడానికి గుజరాత్ ప్రభుత్వం ఆరు ఆర్మీ బఅందాల సాయం కోరింది. ద్వారక, ఆనంద్, వడోదర, ఖేడ, మోర్బి, రాజ్‌కోట్ జిల్లాల్లో సైన్యం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. మరో 14 ఎన్‌డీఆర్‌ఎఫ్, 22 ఎస్‌డీఆర్‌ఎఫ్ బఅందాలు రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గన్నాయి. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ వర్షాల పరిస్థితి, సహాయక చర్యలు సమీక్షించేందుకు ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భారీ వర్షాలతో నదులు పొంగిపొర్లుతున్నాయని.. నదులు,డ్రెయిన్స్, సరస్సుల్లోకి ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని తీరప్రాంతాల కలెక్టర్లను కోరారు.

### చట్టాన్ని ఉల్లంఘించిన

# అధికారులపై చర్యలు

**- మంత్రి నారా లోకేష్**



**మంగళగిరి-సూర్య వాస్తవం:** చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులపై చర్యలు తప్పవనివిద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి లోకేష్ అన్నారు. ఆరోగ్యశ్రీని కేంద్ర చేపడుతున్న వైద్య కార్యక్రమాలతో అనుసంధానం


- మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించం డి

ఆ భయానక ఘటన తీవ్రంగా

# కలచివేసింది

(మొదటిపేజీ తరువాయి)

కలచివేసిందన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలన్నారు. దేశవ్యాప్తంగా కోల్‌కతా వైద్య విద్యార్థిని అత్యాచార ఘటన తీవ్ర సంచలనాన్ని రేకెత్తించిన సంగతి విదితమే.

చట్టాన్ని ఉల్లంఘించిన

# అధికారులపై చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

చేసి మరింత బలోపేతం చేస్తామని అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్తర వీధి ముఖద్వారాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా వైసిపి నేతలు వ్యవహరిస్తున్నారని, వారంతా రెడ్‌బుక్‌లో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అందరికీ మాట్లాడే స్వేచ్ఛ లభించిందని, మీడియాకు, ప్రజాప్రతినిధులకు, పులివెందుల ఎమ్మెల్యేకు కూడా స్వేచ్ఛ వచ్చిందని తెలిపారు. ఇసుక విధానాన్ని ఇంకా మెరుగు పర్చాలని, ఈ అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని చెప్పారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు గతంలో ఆరుగురు, ఏడుగురి వద్దకు వెళ్లి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని, ప్రస్తుతం సింగిల్ విండో విధానాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు. మంగళగిరిలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ల విస్తరణపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని తదుపరి చర్యలు చేపడతామని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్, ఇన్ విజిబుల్ పోలీసింగ్ వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. ఎయిమ్స్ అభివృద్ధి, రోజువారీ అవసరాలకు నీటి సరఫరా చేస్తామన్నారు. మంగళగిరిలో దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చామని, దానికి కట్టుబడి ఉన్నామన్నారు.

ఏపీ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తుల

# ప్రమాణస్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

వీరిద్దరూ అదనపు న్యాయమూర్తులుగా ఉన్నారు. వారిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని ఈ నెల 13న సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇటీవల ఆమోదముద్ర వేశారు. జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప స్వస్థలం గుంటూరు జిల్లా తెనాలి. డిగ్రీ వరకు అక్కడే చదివారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 2008లో నేరుగా జిల్లా జడ్జిగా ఎంపికయ్యారు. ఫ్యామిలీ కోర్టు, ఎస్సీ, ఎస్టీ కోర్టు, సీబీఐ కోర్టు, వ్యాట్ ట్రైబ్యునల్ ఛైర్మన్, విశాఖపట్నం, ప్రకాశం, తూర్పుగోదావరి జిల్లాలకు ప్రధాన న్యాయమూర్తి(పీడీజే)గా పనిచేసిన అనంతరం హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. జస్టిస్ వెణుతురుమల్లి గోపాలకఅష్ణారావు స్వస్థలం కఅష్ణా జిల్లా చల్లపల్లి. 1994లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. 2007లో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందారు. మరోసారి పదోన్నతి పొంది 2016 నుంచి అదనపు జిల్లా జడ్జిగా శ్రీకాకుళం, తిరుపతిలో న్యాయసేవలు అందించారు. గుంటూరు మొదటి అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తుండగా హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

ఓర్వకల్లు, కొప్పర్తికి

# ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు

(మొదటిపేజీ తరువాయి)

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** ఓర్వకల్లు, కొప్పర్తికి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు మంజూరయ్యాయని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఓర్వకల్లు, కొప్పర్తికి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు మంజూరు అయినట్లు వెల్లడించారు. హైదరాబాద్-బెంగళూరు, విశాఖ-చెన్నై కారిడార్లు అభివఅద్ధి చేస్తామన్నారు. పోలవరానికి రూ.12 వేల కోట్లు ఇవ్వడానికి త్వరలో ఒప్పందం జరగనుందని, ఏపీకి వివిధ రకాల పరిశ్రమలు రావడానికి కేంద్రం సాయం చేస్తోందని వివరించారు.

## లక్కీడిప్‌లో శ్రీవారి అంగప్రదక్షిణ టోకెన్ల కేటాయింపు

**తిరుపతి-సూర్య వాస్తవం:** ప్రతి శనివారం తిరుపతి అర్బన్, తిరుమల స్థానికులకు కేటాయిస్తున్న 250 శ్రీవారి ఆలయ అంగప్రదక్షిణ టికెట్లు, ఇకపై లక్కీడిప్ ద్వారా కేటాయించనున్నట్లు బుధవారం టిటిడి ఒక ప్రకటనలో తెలిపింది. అంగప్రదక్షిణ టికెట్లు కావలసిన భక్తులు గురువారం ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు తమ ఆధార్ కార్డుతో ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వీరికి సాయంత్రం 5 గంటలకు లక్కీడిప్ ద్వారా టికెట్లు కేటాయించబడుతుంది. లక్కీడిప్ లో టికెట్లు పొందిన భక్తులకు వారి మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్ రూపంలో సమాచారం అందిస్తూ ఆన్‌లైన్‌లో ఉంచబడుతుంది. లక్కీడిప్ లో టికెట్లు పొందిన భక్తులు ఆన్లైన్ లో రూ.500/- డిపాజిట్ చేయవలసి ఉంటుంది. లక్కీ డిప్ లో టికెట్లు పొందిన భక్తులు మహతి కళాక్షేత్రంలో తమ ఆధార్ కార్డు చూపి శుక్రవారం మధ్యాహ్నం 2 నుండి రాత్రి 8 గంటల వరకు అంగప్రదక్షిణ టికెట్లు పొందవచ్చు. లక్కీ డిప్ లో టికెట్లు పొందిన భక్తులను శనివారం తెల్లవారుజామున అంగప్రదక్షిణకు అనుమతిస్తారు.

ట్రూడో విధానాలకు వ్యతిరేకంగా

# వేలాది మంది విద్యార్థులు నిరసనలు

**ఒట్టావా-సూర్య వాస్తవం:** కెనడా ప్రధాని ట్రూడో తెచ్చిన కొత్త విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు మంగళవారం నిరసన చేపట్టారు. ట్రూడో విధానాలు తమ కలల్ని కల్లలు చేస్తున్నాయని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నేతృత్వంలోని ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ విధానాలలో మార్పులు తెచ్చింది. స్టూడెంట్స్ స్టడీ పర్మిట్‌లను పరిమితం చేయడం, స్వదేశీ యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటివి ఈ విధానాల్లో ప్రధానంగా ఉన్నాయి. కొత్తగా తెచ్చిన ఈ విధానాల వల్ల 70 వేల మందికి పైగా వివిధ దేశాలకు చెందిన గ్రాడ్యుయేట్ విద్యార్థులు కెనడాని వీడి వెళ్లాల్సి ఉంటుంది. వారు ఆ దేశం నుంచి బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉంది. ఈ విధానాల వల్ల తమ భవిష్యత్తు ఏమవుతుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కాగా, గత మంగళవారం కెనడా ప్రధాని ట్రూడో కొత్త విధానాలకు సంబంధించి సోషల్‌మీడియా పోస్టులో పేర్కొన్నారు. 'గత కొన్ని సంవత్సరాల్లో లేబర్ మార్కెట్‌లో మార్పులొచ్చాయి. మా ప్రభుత్వం ఇప్పుడు కెనడియన్ కార్మికులు, యువతపై దృష్టి సారించనుంది. మేము కెనడాలో తక్కువ వేతనాలు, తాత్కాలిక విదేశీ కార్మికుల సంఖ్యను తగ్గిస్తున్నాము. విదేశీ కార్మికులకు బదులుగా కెనడా కార్మికులు, యువత మా వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టే సమయం ఆసన్నమైంది' అని ట్రూడో ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, ట్రూడో తెచ్చిన కొత్త నిబంధనలను



అక్కడున్న భారతీయ విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించారు. నిరసనల్లో భారతీయ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని స్థానిక మీడియా నివేదికలు పేర్కొన్నాయి. మెరుగైన జీవితం కోసం తాము కలలు కంటూ ఇక్కడికి వచ్చామని, అయితే ప్రభుత్వం తెచ్చిన కొత్త రూల్స్ తమ ప్రణాళికలనన్నీ చిన్నాభిన్నం చేశాయని నిరసనకారులు తెలిపారు. గ్రాడ్యుయేట్ల వర్క్ పర్మిట్‌లు ఈ సంవత్సరం చివరిలో ముగియడంతో వారిని ఆ దేశం నుంచి బహిష్కరించే ప్రమాదం ఉందని స్థానిక మీడియా నివేదించింది. తమ చదువులు పూర్తయిన తర్వాత అక్కడే శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకోవాలని యోచిస్తున్నట్లు నిరసనకారులు తెలిపారు. ప్రభుత్వం కొత్త ప్రకటన తమకు భారీ నష్టాన్ని మిగిల్చిందని, తమ కలలు కల్లలయ్యాయని విద్యార్థులు ఆరోపించారు. నిరసనల్లో పాల్గొన్న ఓ విద్యార్థి మెహక్‌దీప్ సింగ్ మాట్లాడుతూ.. 'నేను కెనడాలో ఆరేళ్లుగా ఉంటున్నాను. ఇక్కడే చదువుకున్నాను. పనిచేశాను. పన్నులు చెల్లించాను. ఇన్నేళ్లుగా ప్రభుత్వం మమ్మల్ని ఉపయోగించుకుంది. కానీ ఇప్పుడు దేశం నుంచి వెళ్లగొట్టే విధానలను తీసుకొచ్చింది. నేను కెనడాకి రావడానికి నా కుటుంబం ఎంతో ఖర్చు చేసింది. ఇంతవరకు నాకు ఇక్కడ శాశ్వత నివాసం లేదు. ఇప్పుడు నా వర్క్ గడువు ముగియనుండడంతో నేను మళ్లీ ఇంటికే వెళ్లాలి' అని ఆవేదన చెందాడు.

# భగ్గుమన్న 'భారతావని'

(మొదటిపేజీ తరువాయి)

కావాలి.

మన దేశంలో ఇటువంటి అకృత్యాలు ఎన్నో జరిగాయి. నిర్భయ, కతువా, ఉన్నావో, హత్రాస్, దిశ, ఆయేషామీరా, బిల్కిస్ బానో లాంటి సంఘటనలు ప్రజానీకాన్ని మేల్కొల్పాయి. నిందితులను శిక్షించాలని పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి. అయినప్పటికీ ప్రభుత్వాలు సరైన జోక్యం చేసుకోకపోవడం వల్ల 'కోల్‌కతా' లాంటి ఘటనల్లో కామపిశాచాలు మరింత వికృత రూపాల్లో పెట్రేగాయి. ఇదే మొదలూ కాదు, ఇదే చివరిదీ కాదు. మరీ ఏం చేద్దాం? కానీ మన ఆలోచనల్లోనే లోపం ఉంది. రోగానికి తగిన మందు వేస్తే రోగం తగ్గుతుంది. రోగమొకటైతే మందు ఒకటి వేస్తున్నాం. పై ఘటనలు జరిగిన పలు సందర్భాల్లో, సామాజికవేత్తలు, మహిళాసంఘాలు అనేక అంశాలను గమనించి ప్రజల ముందు, ప్రభుత్వాల ముందుంచాయి.

ఆ సమస్యల లోతుల్లోకి ఈ నిరసనకారులు తొంగిచూడరు. నిర్భయ ఘటనలో, దిశా ఘటనలో గమనిస్తే ముద్దాయిలు చదువులేని అల్లరి గ్యాంగు, మురికివాడల్లో పెరిగిన వాతావరణం, చిన్న వయసులో తాగుడుకు బానిసలై మైకంలో ఈ తప్పులు చేసినట్టు, వారు వాంగ్మూలం ఇచ్చినట్టు జైళ్లకెళ్లి వారిని ఇంటర్వ్యూ చేసిన పెద్దలు చెప్పారు. అంటే ఇక్కడ సమాజంలో అసమానత, దారిద్ర్యం కూడా ఓ కారణమే. మరో రకం, దేశంలో మతం ముసుగులో దొంగ బాబాలు, మూఢనమ్మకాల ఊబిలో చిక్కుకునే మహిళలు వారి విషకౌగిళ్లకు బలవ్వడం. డేరా బాబా ఆశ్రమ స్థలంలో వందకు పైగా అమ్మాయిల అస్తిపంజరాలు దొరికాయంటే మన దేశంలో మహిళల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మనం గొప్పగా చెప్పుకునే సాంప్రదాయాల ముసుగులో జరిగే ఈ ఘోరాల పట్ల సమాజం ఏమేరకు స్పందించింది? 'అయ్యో బాబాలను ఏమైనా అంటే పాపం కదా' అనేది ఇంకోవాదన తెరమీదకి వస్తోంది. మన పాల కుల విధానాలు, వారి రాజకీయ అవసరాల కోసం యువతను డ్రగ్స్ మాఫియాలుగా, గుండాలుగా, తాగుడుకు బానిసలను చేసి వాడుకుంటున్న తీరు చూస్తూనే ఉన్నారు కదా! ఎన్నికల్లో బిర్యానీ ప్యాకెట్లు, లిక్కర్ సీసాలు చేతికిచ్చి వారిని పెడతోవ పట్టించ డం వారిని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ల డమా? లేదంటే అద:పాతళంలోకి తొక్కెయడమా? ఆదా యం కోసం మద్యాన్ని గల్లీగల్లీకి సరఫరా చేస్తున్నది ప్రభుత్వ పెద్దలు కాదా? దీని వెనుక గల పర్యవసనాల్ని పట్టించుకునేదెవరు? ప్రశ్నించాల్సిం దెవరు?


ఇవాళ కోల్‌కతా ఘటనలో, గతంలో అనేక సందర్భాలలో, ముద్దాయిలకు అండగా నిలిచింది అక్కడి పాలకులే. అంతేకాదు మన న్యాయవ్యవస్థ, చట్టాలు ఏవిధంగా పని చేస్తున్నాయో చూస్తే, మహిళల రక్షణ కోసం ఎందరో సంఘ సంస్కర్తలు, మహిళా సంఘాలు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలు చాలా సందర్భాలలో నిరుపయోగమ వుతున్నాయి. ముద్దాయిలకు శిక్ష పడేదాకా పోరాడటంలో పౌర సమాజం బాధితులకు అండగా నిలవడం లేదు. రాజకీయ నాయకులు, వారి అనుయాయుల బెదిరింపులకు భయపడి సాక్ష్యాలు తారుమారు చేస్తున్నారు. అవన్నీ చూస్తూ ఊరుకోవడం వల్లనే ఘోరాలు చేసినవాళ్లు తలెగరేసి తిరుగుతున్నారు. ఉదాహరణకు, అయేషామీరా కేసులో ఆ తల్లి ఆక్రందనలు ఎంతమంది పట్టించుకున్నారు? ఇంతమంది త్యాగాలతో సాధించిన చట్టాలను సద్వినియోగం చేసుకోవడం, వారిని రక్షించు కోవడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి. మన స్వంత సంపద, డబ్బు, బంగారం, ఇండ్లు, భూములు ఏవిధంగా భద్రంగా దాచుకుంటామో, చట్టాలను కూడా నిరంతరం గమనిస్తూ అమలు జరిపించు కోవాలి. అవి అమలు జరగనియెడల బాధితులే కాదు, ప్రజలంతా స్పందించాలి.

అవసర మైన చోట ఉద్యమించాలి. కేవలం ఒక ఘటన జరగ్గానే ఆందోళన చేసి, ఆ తర్వాత మర్చిపోతే ఉపయోగం లేదు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని అంటారు. నిండు నూరేండ్లు బతికి అనుభవిం చాల్సిన జీవితం మట్టిపాలైనాక, ఇంక ఆత్మకు శాంతి ఎట్లా ఉంటుంది? ఘోషిస్తుంది తప్ప. బాధితుల ఆత్మ శాంతించాలంటే, మరొక అమ్మాయిని బలి కానివ్వబోమని నినదించాలి.

ప్రతి సమస్యకూ ఓ పరిష్కారం ఉంటుంది. సరిగ్గా ఆలోచిస్తే, అందరూ ఐక్యంగా కదిలితే మన బిడ్డలు రక్షించపబడతారు. అంతేకాని ఆడపిల్లను ఆస్తిలాగా లాకర్లో పెట్టో, ఇంట్లో బంధించో కాపాడలేము. ఎందుకంటే వాళ్లు మన తోటి మనుషులు, వస్తువులు కాదు గదా దాచిపెట్టడానికి. పిల్లలకు నేర్పాల్సింది కన్నీరు కార్చటం కాదు, కన్నెర్రజేయటం. కాళికామాతను ఆరాదించే దేశంలో పుట్టాము. ఒక్కొక్కరు ఒక కాళికగా మారితేనే మహిషాసురులను మర్దించ గలం, మనల్ని మనం రక్షించుకోగలం.

## టీటీడీ మాజీ ఛైర్మన్లు, ఈవోలకు నోటీసులు

**తిరుపతి-సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి దేవస్థానంలో విజిలెన్స్ నోటీసులు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. టిటిడి మాజీ ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలకు స్టేట్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నోటీసులు ఇచ్చింది. వీరితో పాటు మాజీ ఇఒలు జవహర్‌రెడ్డి, ధర్మారెడ్డి.. చీఫ్ అకౌంట్ ఆఫీసర్ బాలాజీకి నోటీసులు పంపింది. ఈ విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. శ్రీవారి ట్రస్ట్ నిధులను ఆలయాల నిర్మాణాలకు కాకుండా ఇతర అవసరాలకు వినియోగించారనే ఆరోపణలపై అధికారులు నోటీసులు జారీ చేశారు. గోవిందరాజ స్వామి సత్రాలు కూల్చివేతకు ఆర్అండ్‌బి అనుమతి తీసుకోలేదని విజిలెన్స్ అధికారుల విచారణలో



తేలింది. అలాగే మాజీ ఇఒ ధర్మారెడ్డి.. బర్డ్ ఆస్పత్రి డైరెక్టర్‌గా ఉండటంపైనా విచారణ చేపట్టారు. గత రెండు నెలలుగా టిటిడిలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేస్తోంది. అన్ని విభాగాల్లో గత ఐదేళ్లలో ఎలాంటి లావాదేవీలు జరిగాయి అన్న దానిపై విచారణ జరుపుతోంది.

ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించినట్లుగా సమాచారం. ఇంజనీరింగ్ విభాగంలో గతంలో ఏడాదికి రూ.300 కోట్లు మాత్రమే నిధులు కేటాయించే వారు. అయితే, వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఛైర్మన్లుగా వ్యవహరించిన సమయంలో అంతకుమించి నిధుల కేటాయింపులు జరిపినట్లు గుర్తించారు. గోవిందరాజ స్వామి సత్రాలకు దాదాపు రూ.450 కోట్లు కేటాయించారు. స్విమ్స్ ఆసుపత్రిలో భవనాల నిర్మాణానికి రూ.77 కోట్లు కేటాయించారన్న దానిపై అధికారులు విచారణ జరుపుతున్నారు. టిటిడిలో శ్రీవాణి ట్రస్ట్ నిధులు, ఇంజనీరింగ్ విభాగంలో భారీ అవినీతి జరిగిందని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో టిటిడిలోని అన్ని విభాగాల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు, విచారణలు జరిపారు. ఈ రెండు నెలలుగా గుర్తించిన అంశాలపై భూమన, ధర్మారెడ్డిలకు నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం చెప్పాలని అందులో పేర్కొన్నారు.

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in

## సంపాదకీయం

# మోడీ ఆశలు ఫలించేనా

రష్యా-యుక్రెయిన్ యుద్ధాన్ని మోదీ ఒక్కరు ఒంటి చేత్తో ఆపగలరా..? ఇదంతా జరిగే పనేనా..? ఇలా ప్రపంచవ్యాప్తంగా రకరకాల వాదనలు. నిజానికి రెండు దేశాలు యుద్ధంలో పీకల్లోతు మునిగిపోయాయి. ఇరువైపులా చెప్పుకోలేనంతగా తీవ్రమైన నష్టం వాటిల్లింది. పైగా వాటికి ఏదో ఒక పక్కన చేరి ఆయుధాలు, ఆర్థికసాయం అందిస్తూ కొట్టుకుచావండని ఎంకరేజ్ చేసే దేశాలే అన్నీ. కానీ భారత్ అలా చేయలేదు. అందరూ బాగుండాలి.. అందులో మనముండాలన్నట్లు.. మధ్యవర్తిత్వం చేసేందుకు ముందడుగు వేసింది. కోపంతో రగులుతున్న కళ్లలో శాంతి, కరుణ చూడాలని ఆలోచిస్తోంది. అది సక్సెస్సవుతుందా..? ఫెయిలవుతుందా..? అనేది తర్వాత.. కనీసం ఆదిశగా ప్రయత్నమైనా చేస్తున్నారు ప్రధాని మోదీ. యుద్ధం.. అది మిగిల్చే విషాదం .. దాన్ని మాటలకు వర్ణించలేం. ప్రస్తుతం రష్యా-యుక్రెయిన్‌ది అదే పరిస్థితి. ఒకరు వెనకడుగు వేయరు.. ఇంకొకరు వెనక్కి తగ్గేదేలేదంటారు. కానీ బలవుతోంది మాత్రం ప్రజలు, సైనికులు. ఈ జనరేషన్ ఎప్పుడూ చూడని యుద్ధవిధ్వంసాన్ని అటు రష్యా-యుక్రెయిన్ , ఇటు పాలస్తీనా , ఇజ్రాయెల్ చవి చూశాయి. ఇవి మెల్లగా ప్రచ్ఛన్న యుద్ధంగా ఆవిర్భవిస్తుందేమోనన్న అనుమానాలు పీక్స్‌కు చేరాయి. అలాంటి సమయంలో భారత్ ఐక్యరాజ్యసమితి నుంచి.. జీ20 సదస్సు, జీ7 సమ్మిట్ వరకు అడుగడుగునా శాంతి కోసమే పరితపిస్తూ వచ్చింది. 2022లో మొదలైన యుద్ధం.. ఇంకా కొనసాగుతోంది. ఎవరి స్వార్థప్రయోజనాల కోసం వాళ్లు ఆయా దేశాల జట్లలో చేరిపోయారు. కానీ.. భారత్ అలా చేయలేదు. తాము యుద్ధాన్ని కోరుకోవడం లేదని తేటతెల్లం చేసింది. వార్ వల్ల ఆస్తి, ప్రాణనష్టం తప్పితే అభివృద్ధి ఉండదని.. కోలుకోవడం కష్టమని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ఆపాలనే ఉక్రెయిన్ అధ్యక్షుడిని 2023 మేలో జపాన్‌లో జరిగిన ఉ-7 శిఖరాగ్ర సమావేశంలో మోదీ జెలెన్‌స్కీని తొలిసారి కలిసినప్పుడు చెప్పారు. రష్యా, యుక్రెయిన్ యుద్ధం మొదలైనప్పట్నుంచి.. ఇప్పటివరకు నాటో దేశాలు తప్ప మరే ఇతర దేశం కూడా యుక్రెయిన్‌లో పర్యటించలేదు. ఆ విధంగా చూస్తే మోదీ వేసిన ముందడుగు ఎంతో ప్రత్యేకమైందనేది అంతర్జాతీయ రాజకీయాలను విశ్లేషిస్తున్నవాళ్లు చెబుతున్నమాట. ష్యా ? యుక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమై రెండున్నరేళ్ళు కావొస్తోంది. రెండు దేశాలు చాలా తీవ్రంగానే ఆస్తి, ప్రాణనష్టాన్ని చవిచూశాయి. అగ్రదేశాలన్నీ ఈ యుద్ధానికి ఆజ్యం పోస్తున్నాయే కానీ.. ఎవరూ శాంతి చర్చల దిశగా అడుగులు వేయలేదు. ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఆహ్వానంతో.. ఈ ఏడాది జులై 8న మాస్కోలో పర్యటించారు ప్రధాని మోదీ. ఈ టూర్‌లో పుతిన్ -మోదీ ఆత్మీయంగా కౌగిలించుకున్నారు. ఇది ప్రపంచ దేశాల్లో అనేక ప్రశ్నలకు తావిచ్చిందిపుతిన్, మోదీ కలిసిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అదే సమయంలో ఈ టూర్‌పై యుక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

యుక్రెయిన్‌పై వరుసగా దారుణాలకు పాల్పడుతున్న రష్యాతో.. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ అంత సన్నిహితంగా ఉండటమేంటని ప్రశ్నించారు. మోదీ, పుతిన్ ఫ్రెండ్లీ హగ్ రోజే కీవ్‌లోని పిల్లల ఆసుపత్రిపై రష్యా దాడి జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ పోస్ట్ పెట్టారు జెలెన్‌స్కీ. ఆ సమయంలో భారత్ వైఖరిని యుక్రెయిన్ తప్పు పట్టిందన్న ప్రచారం జోరుగా జరిగింది. నిజానికి రష్యా అధ్యక్షుడితోనూ మోదీ శాంతి చర్చలే జరిపారు. రష్యా-యుక్రెయిన్ వార్ విషయంలో, భారత్ చాలా స్పష్టమైన, స్థిరమైన వైఖరినే కొనసాగిస్తోంది. దౌత్య చర్చల ద్వారానే ఈ ఘర్షణ పరిష్కారమవుతుందని తెలిపింది. అప్పుడే శాంతి నెలకొంటుందని తేల్చి చెప్పింది. అందుకే, చర్చలు అత్యంత అవసరమని భావించినట్లు మోదీ పుతిన్ ముందు స్పష్టం చేశారు. ఇప్పుడు నెల రోజుల వ్యవధిలోనే జెలెన్‌స్కీతో యుక్రెయిన్‌లో సమావేశమయ్యారు. ఆయనతోనూ యుద్ధం వద్దని వారించే ప్రయత్నమే మోదీ చేశారు. ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన మార్గాల ద్వారా మాత్రమే శాంతి స్థాపన సాధ్యమవుతుందని కుండబద్దలుమోదీ యుక్రెయిన్ పర్యటనపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అధికార ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ పర్యటనతో యుద్ధం ముగుస్తుందని ఆశిస్తున్నట్లు భావిస్తున్నామన్నారు. చాలా మంది దేశాధినేతలు, ప్రభుత్వాధినేతలు ఉక్రెయిన్ వెళ్లారు. కానీ భారత ప్రధాని టూర్ ఘర్షణకు ముగింపు పలకాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు.. మోదీ పర్యటనతో ఎంతోకొంత మార్పును ఆశించొచ్చని ప్రపంచదేశాలు కూడా ఎదురుచూస్తున్నాయని. యుక్రెయిన్ టూర్‌కు ముందు నుంచే ఆ దేశాన్ని యుద్ధం విరమించమని సూచించేలా సంకేతాలు పంపుతూ వచ్చారు భారత ప్రధాని. యుక్రెయిన్ కంటే ముందు పోలాండ్‌లో పర్యటించారు. అక్కడ కూడా మోదీ శాంతి, స్థిరత్వం, దౌత్యం, స్నేహంపైనే ఎక్కువగా మాట్లాడారు.

సంక్షోభ సమయంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం మొత్తం మానవ జాతికే పెద్ద సవాలుగా మారుతోందన్నారు. తాము శాంతి, స్నేహం కోసం ఎవరితోనైనా చర్చలకు మద్దతిస్తున్నామని స్పష్టం చేశారు. యుద్ధభూమిలో ఏ సమస్యకూ పరిష్కారం ఉండదని తాము బలంగా విశ్వసిస్తున్నామన్నారు. ఇటు పోలాండ్‌తో బలమైన సంబంధాలను కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యాపార, ఇతర వాణిజ్య, ఆర్థిక సంబంధాలపైనా చర్చించారు. మేకిన్ ఇండియా, మేక్ ఫర్ వరల్డ్ నినాదం వినిపించారు. కలిసి నడుస్తూ.. పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

# మానవత్వమే మతం, సామరస్యమే కులం...

**- సయ్యద్ మెహతాజ్ బేగం..**



**రైల్వేకోడూరు - సూర్యవాస్తవం:** అంతర్జాతీయ స్థాయిలో కొంతమేర మతసామరస్యం నెలకొని ఉండగా, మనదేశంలో అక్కడక్కడ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, ఉద్యోగ, ఉపాధి లాంటి రంగాల్లో కులాల కుళ్ళు కుతంత్రాలు, మతాల మంటలు వికృత రూపం దాల్చుతూ నిత్యకృత్యంగా సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా మతసామరస్యం అందని ద్రాక్షే అవుతున్నది. పరమత సహనం నేతిబీరలో నెయ్యి చందంగా మారింది. స్వార్థంతో కులమతాలకు ఆజ్యం పోస్తున్న దేశద్రోహులు గుంటనక్కలా మన చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. 'నా కోసం, నా వారి కోసం, నా కులస్తుల కోసం, నా మతస్థుల కోసం' అనే నినాదాలు ప్రజల మధ్య అగాధాలను పెంచుతూ, శాంతి స్థాపనకు విఘాతాలుగా నిలుస్తు న్నాయి. ప్రపంచంలో నెలకొన్న వివిధ మతాలు, కులాలు, నమ్మకాలు, విశ్వాసాలను పరస్పర అవగాహనతో అర్థం చేసుకొని ప్రజల మధ్య పరమత సహనం పాటిస్తూ దేవాలయాలు, చర్చిలు, మసీదులు, గురుద్వారాలను శాంతి సందేశ వితరణ కేంద్రాలుగా మానవాళిని ఏకతాటిపై నిలిపేలా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందనే విషయాన్ని గుర్తు చేసేందుకు మతసామరస్య సద్భావనల ఆవశ్యకతను ప్రతియేటా ఫిబ్రవరి 01-07 వరకు 'ప్రపంచ మతసామరస్య సద్భావన వారోత్స వాలు' ఐక్యరాజ్యసమితి జరుపుతుంటుంది. దీనిని 2010లో జోర్డాన్ రాజు అబ్దుల్లా-2 ప్రతిపాదనతో ఐరాస సభ్య దేశాలు తీసుకున్న తీర్మానం ప్రకారం 2012 నుంచి ప్రతీయేటా ఫిబ్రవరిలో జరుపుతుంటారు.

**నవసమాజ స్థాపనకు పునాది:**

ప్రేమించే హృదయంలో భగవంతుడిని చూస్తూ, పరమత సహనం వహిస్తూ, ఇతరుల విశ్వాసాలను గౌరవిస్తూ, ఇరుగు పొరుగును గౌరవించడంలోనే సమాజ శాంతి దాగి ఉందనే విషయాన్ని అన్ని మత బోధనలు ప్రచారం చేస్తున్నాయని అర్థం చేసుకోవాలి. ఆస్తికులు, నాస్తికులు మనుషులే అని తెలుసుకొని, సాగరమంత సహనంతో జీవిస్తేనే మానవ ప్రగతి, ప్రపంచశాంతి సాధ్యమని తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా అనేక మతాలు, గ్రూపులు, సంస్థలు పరమత సహనానికి పరీక్షలు పెడుతూ స్వార్థపూరితంగా మనుషుల మధ్య మంటలు రాజేసే ప్రయత్నాలు చేస్తున్నారని తెలుసుకోవాలి. వివిధ మతాల మధ్య పరస్పర సహకారం, శాంతి స్థాపన, సహనశీలత, విశ్వాసాల అవగాహన లాంటి సద్భావనలు నేడు అత్యవసరాలుగా కనిపిస్తున్నాయి. కరోనా కల్లోలంలో మానవాళి సామాజిక దూరాలు పాటిస్తూ, మానసికంగా ఐక్యంగా ఉండడం చూశాం. కులమతాలకు అతీతంగా మానవత్వం వెల్లివిరిసింది. పలు సంఘాల మధ్య పరస్పర సహకారం వికసించింది. మానవత్వమే మతమని, మనుషులంతా ఒకటే అని భావించని ఎడల 'మన గోతిని మనమే తవ్వుకున్నవారం' అవుతామని గుర్తించాం. మత గ్రంథాలన్నీ మంచితనాన్ని, మానవత్వాన్ని, సోదర భావాన్ని ప్రబోధిస్తున్నాయి. మతాన్ని ఆయుధంగా మలిచి మానవత్వాన్ని హత్య చేయరాదు. ఓర్పు, సహనం, క్షమ, శాంతి, దయ, కరుణ నిండిన మన సులు దేవుడు కొలువున్న కోవెలలుగా నిలుస్తాయి. చెడును తిరస్కరిస్తూ, మంచిని జీర్ణించుకోవడమే స్వర్గ తుల్య సమాజ స్థాపనకు పునాది అని తెలుసు కుందాం.

**సర్వమత సహనశీలతకు నిదర్శనాలు:**

శాంతియుత సహజీవనమే భారతదేశ విజయ మంత్రం కావాలి. అబ్దుల్ కలాం, బిస్మిల్లా ఖాన్, మాతా అమృతానందమయి, షిర్డీ సాయి, ఏసుదాస్ లాంటి మహానుభావులు సర్వమత సహనశీలురుగా మన ముందు నిలిచారు. ఏసుదాస్ ద్వారా అయ్యప్ప గీతాలు, బిస్మిల్లా ఖాన్ షెహనాయ్ ద్వారా కాశీ విశ్వనాథుడి మేల్కొలుపు, సర్వమత రూపంగా అబ్దుల్ కలాం, శ్రీరంగం ఆలయంలో షేక్ చిన మౌలానా నాదస్వరం, తిరుమల వెంకన్న 2వ భార్య బీబీ నాంచారమ్మ పరమత స్త్రీ, సేవా మూర్తి పుట్టపర్తి సాయి, పీరీల పండుగలో హిందూ భక్తులు, ఉర్సు/షరీఫ్‌ల్లో హిందూ పూజలు లాంటివి భారతీయ ప్రత్యేకతలుగా నిలుస్తున్నాయి. దేశ ప్రధానిగా పని చేసిన మన్మోహన్ సింగ్, రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ కలాం, జైల్ సింగ్, ఫకృద్దీన్ అలీ అహ్మద్?, జాకీర్ హుసేన్‌లు భారతీయ మతసామరస్యానికి నిద ర్శనాలుగా నిలుస్తున్నారు. మన మత బోధనలను ఒంటపట్టించుకొని, పరమతాలను గౌరవిస్తూ మానవత్వంతో సద్భావన కలిగి జీవించడమే ప్రపంచశాంతికి కారణమని నమ్ముతూ సంపూర్ణ అవగాహనతో సమైక్యంగా నడుచుకుందాం. అందరిలో ఒకే రక్తం ప్రవహిస్తోందని, సోదర భావంతో ముందుకు సాగుదాం.

## పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో
# విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి

- బహిరంగ మద్యపానంపై ముమ్మరంగా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలి..
- క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూదం జరగకుండా చర్యలు తీసుకోవాలి
- నేర సమీక్షలో జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు




**కడప -సూర్య వాస్తవం, ఆగస్టు 28:** పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై విస్తృతంగా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలన్నారు. ఇటీవలి కాలంలో బహిరంగ మద్యపానం పై నిఘాతో నేరాల శాతం బాగా తగ్గడంతో పాటు ప్రజల నుండి డయల్ 100 కు వచ్చే ఫిర్యాదులలో గణనీయమైన తగ్గుదల నమోదయిందని జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. సమాజంలో నేరాల శాతం తగ్గినపుడు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నామనే భావన కలుగుతుందన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి దాడులు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఆయా ప్రాంతాలలోని ప్రజల నుండి సమాచారం తీసుకుని దాడులు నిర్వహించాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి జి.వెంకట రాముడు, జిల్లాలోని డిఎస్పిలు, సి.ఐలు పాల్గొన్నారు.

# జిల్లాలో చట్టబద్ధంగా పారదర్శకంగా ఇసుక సరఫరా..!

**- జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**



**కడప బ్యూరో -సూర్యవాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ విధానం జిల్లాలో చట్టబద్ధంగా, సజావుగా, సులభ తరంగా సాగేలా పటిష్టమైన చర్యలు చేయపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. జేసీ అదితి సింగ్ తోకలిసి.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఇసుక రవాణా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 22వ తేదీన ఇసుక రవాణా కాంట్రాక్టర్లు, జిల్లా రవాణా శాఖ అధికారులు, మైనింగ్ అధికారులతో.. కలిసి ఇసుక స్టాక్ పాయింట్ నుండి వినియోగదారుని ఇంటి వరకు ఇసుకను సరఫరా చేసేందుకు రవాణా చార్జీలను నిర్ణయించడం జరిగిందన్నారు. టన్ను ఇసుకను స్టాక్ పాయింట్ నుండి వినియోగదారుల ఇంటి వరకు చేర్చేందుకు కిలోమీటరుకు రూ.9 ల చొప్పున రవాణా చార్జీలను నిర్ణయించడం జరిగిందన్నారు. ఇసుక పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం... ఇసుక నిర్వహణ చార్జీలను మాత్రమే తీసుకుంటోందని, ప్రజలపై ఎలాంటి పన్ను భారం మోపడం లేదన్నారు. జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ఇసుక రవాణా చార్జీలను అతిక్రమించి అదనపు ఛార్జీలను వసూలు చేస్తే.. టోల్ ఫ్రీ నెం: 08562 246344 (జిల్లా కలెక్టరేట్ లోనికంట్రోల్ రూమ్) కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. జిల్లాలో ప్రస్తుతం అసుక అందుబాటులో ఉన్న ఎర్రబల్లి (వీ.ఎన్ పల్లిమండలం) కే.వెంకటాపురం (కొండాపురం మండలం), పి అనంతపురం (కొండాపురం మండలం), జ్యోతి (సిద్ధవటం మండలం), .. పగదాలపల్లి (పెండ్లిమర్రి మండలం) మొదలైన 5 స్టాక్ పాయింట్ల నుండి ఇసుక సరఫరా జరుగుతోందన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినా, ఇసుకను బ్లాక్ మార్కెట్ చేసినా ఎవరిని ఉపేక్షించేది లేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ప్రతి మండల ఎమ్మార్వో ఎంపీడీవోలు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో తో సమన్వయం చేసుకుంటూ వెళ్త న్నామన్నారు. ఇసుక రవాణాలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా, ఇసుక డిపోల వద్ద ట్రాన్స్పోర్ట్ వాహనాల క్యూ అధికంగా లేకుండా ప్రజలకు పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో శాండ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ విమలమ్మ, డిటిసి మీరా ప్రసాద్, శాండ్ స్టాక్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, డీఆర్డీఏ పీడీ ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సెబ్ ఎస్ఐ రాముడు తెలిపారు. నిందితుడు అరెస్టుకు సంబంధించి బుధవారం ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లె పట్టణం, నీరుగట్టుపల్లె సమీపంలోని గంగోత్రి ఫంక్షన్ హాల్ వద్ద కాపురం ఉండే నారాయణ కొడుకు మహేంద్ర(41) గత కొంత కాలంగా కర్ణాటక మద్యం తీసుకు వచ్చి స్థానికులకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి నిందితుని ఇంట్లో సోదాలు జరిపి అమ్మకానికి సిద్ధంగా ఉన్న 18 పెట్రా ప్యాకెట్లను సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన మద్యంతో పాటు నిందితున్ని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి, విచారణ అనంతరం అతనిపై కర్ణాటక మద్యం అక్రమ విక్రాలపై కేసు నమోదు చేసి, అరెస్టుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఊటీ టీ హౌస్ ప్రారంభోత్సవానికి పలువురు హాజరు



**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గోమతి స్పిన్నింగ్ మిల్ ఎదురుగా పొన్నేరి దామోదరం కాంప్లెక్స్ లో ఊటీ టీ హౌస్ ప్రారంభోత్సవానికి పలువురు నేతలతో బుధవారం ఉదయం ప్రారంభించారు. హెర్బల్ లైఫ్ సంబంధించి అనేక రకములైనటువంటి రుచికరమైన ఊటీ టీ హౌస్ ఆరోగ్యానికి ఆహ్లాదకరంగా ఉండే విధంగా తక్కువ రేట్లతో చిత్తూరుకు చెందిన వివేక్ ప్రారంభించారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహసిల్దార్ సుశీలమ్మ, జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు జే సురేంద్రబాబు, ముంగరమడుగు ఎంపీటీసీ మొగిలయ్య, ఎస్సీ సెల్ నాయకులు శేఖర్ కృష్ణమూర్తి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో పనిచేయాలి

### ఎంపీడీఓ జవహర్ బాబు



**సిద్దవటం-సూర్య వాస్తవం :** తాగునీటి విషయంలో అధికారులు మానవతా దృక్పదంతో పని చేయాలని ప్రతి దానికి రూల్స్ కావాలంటే పనులు జరగవని ఎంపీడీఓ జవహర్ బాబు మండల సమావేశంలో తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో బుధవారం ఎంపిపి జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మాధవరం-1 గ్రామ పంచాయతీలో మూడు వారాలుగా తాగునీరు లేదని ఎంపీటీసీ శివయ్య సభ దృష్టికి తీసుకొచ్చారు. ట్యాంకుల ద్వారా కూడా నీరు అందిచలేదని పెన్నానది నుంచి కూడా తాగునీరు రావడంలేదని ఆయన మండిపడ్డారు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ మానస మాట్లాడుతూ ఫ్లైడెన్స్కు హెూల్స్ వేశారని దీంతో నీరు అందడం లేదని మరమత్తులు చేసి అందజేస్తామని చెప్పారు. వెంకటేశ్వరపురంలోని ఎంపీయుపి స్కూల్ కు సంబంధించి ప్రభుత్వ స్థలాన్ని ప్లే గ్రౌండ్ కు మంజూరు చేయాలని పలుమార్లు అధికారులకు తెలిపామని ఎంపీటీసీ శివయ్య తెలపడంతో ఆస్థలంపై ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుంది అది తెగినంత వరకు ఏమీ చేయలేమని తహసీల్దారు మురాషావలి తెలిపారు. అంతేగాకుండా మాధవరం-1 పంచాయతీలో వర్కర్లకు ఇంత వరకు జీతాలు ఇవ్వలదేని శివయ్య చెప్పడంతో గ్రామ కార్యదర్శి ఇంటిపన్నులు వసువులు కాక పోవడంతో వారి జీతాలు జాప్యమవుతున్నాయని గతంలో ఒక సంవత్సరం జీతం ఒకేసారి మంజూరు చేశామని కార్యరద్శి లక్ష్మినరసయ్య తెలపడంతో ఎంపీడీఓ జవహర్ బాబు జోక్యం చేసుకొని వర్కర్లు ముగ్గురు ఉంటే వారికి ఒక్కొక్కరికి రూ. 8 వేలు జీతం సంవత్సరానికి ఒకసారి ఇస్తే వారి కుటుంబాలను ఎలా పోషిస్తారని, కనీసం రెండు నెలలకు ఒక్క సారైనా వారికి జీతాలు మంజూరు చేయాలని కార్యదర్శికి తెలియజేశారు. మండల సమావేశంలో వచ్చిన సమస్యలపైన ఎజెండాలో ఏఏ సమస్యలలుపెట్టి వాటిని తీర్మానం చేస్తున్నారో మాకు సమాచారం తెలపలేదని, మండలానికి సంవత్సరానికి ఎంత ఫండ్స్ వస్తుంది. ఏసమస్యలకు దాన్ని కేటాయించేది తెలపడం లేదని, సమావేశాలకు రావడం, పోవడం వరకేనా మేము ఉపయోగ పడేదని బొగ్గడివారిపల్లె ఎంపీటీసీ చంద్రశేఖర్రెడ్డి, మాధవరం-1 ఎంపీటీసీ శివయ్యలు ఎంపీడీఓను ప్రశ్నించారు. అందుకు ఎంపీడీఓ ఈ విషయలపై ఎంపీపీతో చర్చించి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. అంతే గాకుండా పెన్షన్ దారులు ప్రతి నెల 1వ తేదీ, 2వ తేదీలో పెన్షన్ డబ్బులు తీసుకోవాలని, ఎంపీడీఓ తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్లు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సయ్యద్ నూర్, తహసీల్దారు మురాషావలి, వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి, ఎంఈఓ విలియంరాజు, అరుణ, డాక్టర్లు శివకుమార్, రంగలక్ష్మి, పలుశాఖల ఏఈలు మానస, జయచంద్ర, ఈఓపీఆర్డీ పులిరామ్ సింగ్, ఏపిఓ నరసింహులు, ఏపీఎం వెంకటేశ్వర్లు, అటవీశాఖ ఏబీఓ హైమాతి, అంగన్వాడీ సూపర్వైజర్లు శ్రీవిద్య, నాగరత్న గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దర్గాగా ప్రభుత్వ డెయిరీ కబ్జా

■ విద్యుత్ మీటర్ సైతం మంజూరు ■ కొన్నేళ్లుగా వంటశాలగా మార్చిన వైనం





**హిందూపురం-సూర్య వాస్తవం:**
ప్రభుత్వ స్థలాల్లో ప్రైవేట్ వ్యక్తి వంటశాలగా మార్చిన గదులు ఎవరిని అడిగి నిర్మించుకున్నారు ఇవన్నీ విజయ మిల్క్ డైరీ అధికారులు ప్రమేయంతో జరుగుతున్నయా.. ?

హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ స్థలాల్లో ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకొని వాటిని తమ సొంత పనులకు వాడుకుంటున్నారు. వీటిని చూసి చూడనట్లు అధికారులు ఇందులో భాగంగానే హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ పాల సేకరణ కేంద్రంలో ఓ ప్రైవేటు వ్యక్తి మధ్యాహ్న భోజన ఏజెన్సీకి సంబంధించిన భోజనాన్ని వండుకుంటున్నాడు. అది కూడా దర్గాగా ఐదు సెంట్ల స్థలం రెండు గదులు ఆక్రమించుకొని అందులో విద్యుత్ మీటర్లు కూడా నియమించుకొని వంటకాలు వండుకుంటున్నాడు. ఇది ఉన్నతాధికారులకు తెలిసే చేస్తున్నాడా లేదా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని చేస్తున్నధ అన్నది తెలియదు కానీ ప్రభుత్వ స్థలాన్ని మాత్రం ఆక్రమించి తన సొంత లాభాలకు వాడుకుంటున్నారు. అదే ప్రభుత్వ అధికారులకు మాత్రం ఏదైనా కార్యాలయం పెట్టాలన్న వీటిని ఉపయోగించకుండా ఇతర భవనాలు బాడుగకు తీసుకొని ప్రభుత్వ ఖజానాకు గడ్డి కొడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి ప్రభుత్వ స్థలాల్లో అధికార పార్టీలో ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించడానికి అరికట్టి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానికుల కోరుతున్నారు.

## దులీప్ ట్రోఫీ నిర్వహణ ఏర్పాట్లను

# పరిశీలించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):**
"దులీప్ ట్రోఫీ" నిర్వహణ కోసం చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ బుధవారం నాడు పరిశీలించారు. స్థానిక ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్ మైదానంలో సెప్టెంబర్ 5 నుండీ సెప్టెంబర్ 22 వ తేదీ వరకు జాతీయ స్థాయి దులీప్ ట్రోఫీ జరుగుతున్న విషయం తెలిసిందే. భారత దిగ్గజ క్రికెట్ ఆటగాళ్లు పాల్గొంటుండటంతో అదే స్థాయిలో భద్రతా ఏర్పాట్లకు జిల్లా పోలీసుశాఖ జిల్లా యంత్రాంగంతో కలిసి చేపడుతోంది. ఈనేపథ్యంలో ఎస్పీ ఆర్డీటీ మైదానాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ టోర్నీలో ఎలాంటి భద్రతాపరమైన లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

జిల్లా ఎస్పీతో పాటు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, రాప్తాడు సి.ఐ శ్రీహర్ష, దులీప్ ట్రోఫీ కార్యనిర్వాహక కార్యదర్శి షాబుద్దీన్, ఆర్డీటీ డైరెక్టర్ సాయికృష్ణ, ఏ.సి.ఏ వెన్యూ మేనేజర్ ఆదిత్య వర్మ, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మధు ఆచారి, తదితరులు వెళ్లారు.

# 'ఇతర పెన్షన్ విధానాలను అంగీకరించం'

- 1న పాత తాలూకా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు
- ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని దేశవ్యాప్తంగా ఉద్యోగ,ఉపాద్యాయసంఘాలు ఆందోళనలు చేస్తొంటే కేంద్రప్రభుత్వం యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) పేరుతో కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకురావడాన్ని ఎపిటియఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, తక్షణం దేశమంతటా పాత పెన్షన్ విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని ఎపిటియఫ్ రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అనిబిసెంట్ పురపాలక ఉన్నతపాఠశాల ఆవరణలో జరిగిన ఎపిటియఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎపిటియఫ్ రాష్టఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ సిపియస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ సెప్టెంబరు 1 వ తేదీన అన్ని తాలూకా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పాతపెన్షన్ మినహా మరే ఇతర ప్రత్యామ్నాయ విధానాలను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికే కొన్ని రాష్టాలు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తుండగా కేంద్ర ప్రభత్వం మరో కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామనడం ఉద్యోగులను గందరగోళంలో నెట్టడమేనన్నారు. సిసిఎస్ విధానం కంటే మెరుగైన విధానం ఎకీకృత పెన్షన్ విధానమని కేంద్రం అంకెల గారడీ చేసిందని విమర్శించారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల వాటాతో సంబంధం లేకుండా అన్ని రకాల సదుపాయాలు వుండే పాత పెన్షన్ కంటే మరేది అంగీకారం కాదని తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం 2022 ఏప్రియల్ 25న సిపిఎస్ స్థానంలో జిపిఎస్ విధానాన్ని ముందుకు తీసుకు వచ్చిందని, దీనిని ఎపిటియఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయని గుర్తు చేశారు. కార్పొరేట్ షేర్ మార్కెట్ మాయాజాలానికి ఉపయోగపడే సిసిఎస్, యుపిఎస్ విధానాలను అమలు చేయడం ఆపి, పాత పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శులు మునివర్ధన్ కుమార్, మైనార్టీ కన్వీనర్ అప్సర్ పాషా, ప్రొద్దుటూరు మున్సిపాల్టీ అధ్యక్ష, కార్యదర్శులు కొండారెడ్డి, మోహన్ రెడ్డి, ప్రొద్దటూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బయ్య, సయ్యద్ భాషా, రాజుపాళెం అధ్యక్షుడు నరసింహకుమార్, జిల్లా కౌన్సిలర్లు ఈశ్వర్ రెడ్డి, సురేష్, బాబుల్ రెడ్డి, అబ్దుల్ ఖాదర్, విష్ణువర్ధన్, సుధాకర్, ఖాజాపీరా పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తకు నివాళి



**గుత్తి - సూర్యవాస్తవం :** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి పట్టణం 23వ వార్డు గాంధీనగర్ చెందిన తెలుగుదేశం కార్యకర్త నబి రసూల్ మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి మృతినికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేణుబీ తెలుగు యువత సుధాకర్ నాయుడుబీ ఎంకే చౌదరిబీ రంగస్వామిబీ కాజాబీ శేఖర్‌బీ 23వ వార్డ్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రెండవ వార్షికోత్సవ రుద్ర హోమం



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం, ఆగస్టు 29:** పత్తికొండ పట్టణంలో స్థానిక డిగ్రీ కళాశాల వెనుక ఉన్న పార్వతి కొండను అతి పురాతనమైన, పవిత్రమైన పార్వతికొండగా పిలిచేవారు. ఆ యొక్క పార్వతి కొండపై శ్రీ పార్వతి పరమేశ్వరుల శివాలయలం అత్యున్నతమైన కట్టడాలతో సుందరంగా శివాల యం నిర్మించారు. ఈ ఆలయంలో కాశీ క్షేత్రం నుండి పవిత్రమైన శివలింగం తెచ్చి ప్రతిష్టించారు ఈ దేవస్థానము నందు పోయిన సంవత్సరం మొదటి సంవత్సర రుద్రహోమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సంవత్సరం కూడా 29వ తేదీ గురువారం ఆరుద్ర నక్షత్రం నందు శివ పార్వతులకు రుద్రహోమం జరుగును. ఈ రుద్ర హోమం కార్యక్రమంలో పాల్గొన్న వారికి గర్భగుడిలో అభిషేకం చేయించ బడును, శ్రీశైలం నుంచి తెచ్చిన కంకణములు కట్ట బడును. ఈ రుద్ర హోమానికి భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా ఆలయ ధర్మకర్త బిటి ఈరన్న తెలియజేశారు.

## స్టాండింగ్ కమిటీ స్థానాలకు వైసీపీ కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు

**- హాజరైన మేయర్ మహమ్మద్ వసీం**





**అనంతపురం -సూర్య వాస్తవం:** అనంతపురం నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ స్థానాలకు వైసీపీ కార్పొరేటర్లు బుధవారం నామినేషన్లు దాఖలు చేశారు.నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఎన్నికల అధికారికి వైసీపీ కార్పొరేటర్లు 5 మంది మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కోగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి వెళ్లి నామినేషన్లు దాఖలు చేశారు.అనంతపురం నగర పాలక సంస్థలో 5 స్టాండింగ్ కమిటీ స్థానాలు ఉండగా ఐదు మంది మాత్రమే నామినేషన్లు వేశారు. వైసీపీ కార్పొరేటర్లు నరసింహులు, సుజాత, అనిల్ కుమార్ రెడ్డి, నాగ వినీ త,రహంతుల్లా లు నామినేషన్లు వేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చలి వెందుల బాలాంజీనేయులు, లాలూ, అభూ సాలెహా, శ్రీనివాసులు, చంద్ర మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం - సూర్య వాస్తవం:** విజయవాడ క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, మడక శిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. అనంతపురం నియోజకవర్గ ఇరిగేషన్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లరు ఎమ్మెల్యే దగ్గుపాటి. నగరంలోని నడిమి వంక, మరువ వంకలకు రక్షణ గోడల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని మంత్రి నిమ్మల రామానాయుడుని కోరారు

# పెన్షన్ల పంపిణీలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

**- సెప్టెంబర్ 1న ఆరు గంటల నుంచే పెన్షన్ల పంపిణీ మొదలు కావాలి**
**- జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం -సూర్య వాస్తవం:** సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచే ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ మొదలు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ గురించి డిఆర్డిఏ పిడి, డిపిఓ, ఆర్డీఓలు, ఎల్డిఎం, బ్యాంక్ అధికారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు కోసం అప్రమత్తంగా ఉండాలన్నారు. గత నెలలో పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉన్నామని, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కానీ ఆరు గంటలకు మొదలు కావాల్సిన పింఛన్ల పంపిణీ కొన్ని ప్రాంతాలలో 9 గంటలకు, మరికొన్ని ప్రాంతాలలో 10 గంటలకు మొదలు కావడం జరిగిందని, కానీ చివరకు వచ్చేసరికి మనం తొందరగా పూర్తి గలిగామని, కానీ ఈసారి అలా కాకుండా ప్రతి ఒక్కరూ 6 గంటలకే పెన్షన్ పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించాలని, పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గ, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. సజావుగా పెన్షన్ల పంపిణీ జరిగేలా వారు చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం బయోమెట్రిక్ డివైజ్, యాప్ లో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన మొదటి రోజే వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని, అందుకనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలులేదన్నారు. పెన్షన్ల పంపిణీ అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లను అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే మండల స్పెషల్ అధికారులు ముందు రోజు రాత్రికి మండల కేంద్రాలలో ఉండి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిపిఓ ప్రభాకర్ రావు, డిఆర్డిఏ పిడి ఓబులమ్మ, ఆర్డీఓలు, ఎంపీడీవోలు, ఎల్డిఎం, బ్యాంక్ అధికారులు, ఏపీఎంలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో పోరాడుదాం

**- సిపిఎం**




**అనంతపురం- సూర్య వాస్తవం:** విద్యుత్ చార్జీల పెంపు దలకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, వ్యవసాయ మోటార్లకు బిగిస్తున్న విద్యుత్ మీటర్ల కు వ్యతిరేకంగా విద్యుత్ పోరాటంలో అమరులైన వారి స్ఫూర్తితో పోరాటం చేద్దామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో బషీర్ బాగ్ కాల్పుల్లో వీరమరణం పొందిన విద్యుత్ అమరవీరుల దినోత్సవం నీలిమ సర్కిల్ వద్ద జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో అదానీ కంపెనీలకు ఊడిగం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి స్మార్ట్ మీటర్ల ను, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ఒప్పందం చేసుకున్నాడని విద్యుత్ చార్జీలను పెంచుతూ సర్ చార్జీల పేరుతో ,అదనపు చార్జీల పేరుతో ప్రజలపై భారాలను మోపాడని అందుకే ప్రజలు అతనిని ఇంటికి సాగనంపారని తెలిపారు .ఆరోజు ప్రతిపక్షంలో ఉన్న చంద్ర బాబు నాయుడు ఈ విధానాలను వ్యతిరేకిస్తానని రైతులకు బిగించే విద్యుత్ మీటర్ల ను తమ కార్యకర్తలు పగలగొట్టాలని పిలుపునిచ్చి ఇప్పుడు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇళ్లకు, ప్రభుత్వ ఆఫీసులకు స్మార్ట్ మీటర్ల పెట్టడానికి పూనుకుంటున్నాడని, రైతులకు బిగిస్తున్న విద్యుత్ మీటర్లు పగలగొట్టండని చెప్పినటువంటి వారే ఈరోజు వ్యవసాయానికి విద్యుత్ మోటార్లను బిగించడానికి పూనుకుంటున్నాడని విమర్శించారు .ప్రభుత్వం లోకి రాకముందు విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం లోకి వచ్చిన తర్వాత ఆ మాటను మరిచిపోయారని విమర్శించారు. కావున రాబోవు కాలం లో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరా టం చేయాల్సి ఉందని ఆ పోరాటం గతంలో జరిగిన బషీర్ బాగ్ పోరాటాల కంటే ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభు త్వాలు ప్రపంచ బ్యాంకు విధానాలను, పెట్టుబడి దారులకు ఊడిగం చేసే విధా నాలను కాకుండా ప్రజలు మెచ్చుకునే విధంగా పాలన చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి, పార్టీ నగర కమిటీ సభ్యులు వెంకటనారాయణ, మసూద్, రాజు, లక్ష్మీనారాయణ ,నూరుల్లా, రామాంజి నేయులు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శీన, నాగేంద్ర, పుల్లన్న, 50 వ డివిజన్ పార్టీ నాయకులు ఫక్రు, మహేష్, మురళి, రాము మున్సిపల్ యూనియన్ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 14వ బెటాలియన్ కమాండెంట్‌గా కె.ప్రభు కుమార్



**అనంతపురం క్రైం - సూర్యవాస్తవం :** అనంతపురం 14వ బెటాలియన్ కమాండెంట్ గా కె. ప్రభు కుమార్ నియమితులయ్యారు. ఈయన కర్నూల్ 2వ బెటాలియన్ లో అడిషనల్ కమాండెంట్‌గా పనిచేశారు. పదోన్నతి పై అనంతపురం14వ బెటాలియన్ కమాండెంట్‌గా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బుధవారం నాడు జంతలూరులోని 14వ బెటాలియన్‌లో కె. ప్రభు కుమార్ కమాండెంట్ పదవి బాధ్యతలు చేపట్టారు.

## విస్తృతంగా కార్డెన్, సెర్చ్ తనిఖీలు



**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం :** హిందూపురం పట్టణంలోని త్యాగ రాజనగర్ కాలనీలలో హిందూపురం డి.ఎస్.పి మహేష్ పర్యవేక్షణలో త్యాగరాజు నగర్ కాలనీలో సర్కిల్ పోలీస్ అధికారులు సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పాత నేరస్తుల రౌడీషీటర్స్‌కు కౌన్సిలింగ్ ఇచ్చారు అక్రమంగా మద్యం గంజాయి అమ్మే నివాసాలను అనుమానాస్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వారు పోలీస్ అధికారులు మాట్లాడుతూ గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎలాంటి అల్లర్లు గొడవలు జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు తనిఖీలు చేసి ఎటువంటి రికార్డులేని 4,ద్విచక్ర వాహనాలను ,1 ఆటోను సీజ్ చేశారు.సిఐలు రాజగోపాల్ నాయుడు కరీం జనార్ధన్ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి ఆహ్వానం




**పామిడి- సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన ఆర్ ఎం పీ డాక్టర్ ఓబుల కృష్ణ ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశం వేడుకకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి మండల తెలుగుదేశం నాయకులు పార్టీ కార్యకర్తలు. ఈశ్వరయ్య. రామాంజనేయులు. శివ. ఓబుల్ రెడ్డి. టిడిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సవితతో ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎమ్మెస్ రాజు భేటీ



**అనంతపురం - సూర్య వాస్తవం:** రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంతి ఎస్.సవితతో ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటప్రసాద్, ఎమ్మెస్ రాజు భేటీ అయ్యారు. అమరావతి సచివాలయంలోని నాలుగో బ్లాక్ లోని ఆమె పేషీలో మంత్రి సవితను కలిశారు తమ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులపై మంత్రితో ఎమ్మెల్యేలు వెంకటప్రసాద్, ఎమ్మెస్ రాజు చర్చించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నియోజక వర్గంలో పలు ప్రభుత్వ కార్యాక్రమాల అమలుపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారి మధ్య ఉమ్మడి అనంతపురం రాజకీయాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ ప్రారంభోత్సవం



**రైల్వే కోడూరు-సూర్య వాస్తవం:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో పెనగలూరు మండలం కొండూరు గ్రామం నందు శ్రీదేవి భూదేవి సమేత నూతన చెన్నకేశవ స్వామిఆలయ ప్రారంభోత్సవం, అనంతరం విగ్రహ,కలశ,ధ్వజస్తంభప్రతిష్ట, సందర్భంగా రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి లు విచ్చేసి చెన్నకేశవస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ మహిళా నాయకురాలు కొండూరు ప్రభావతమ్మ , మాజీ స్కిల్ డెవలప్మెంట్ చేర్మేన్ కొండూరు అజయ్ రెడ్డి , వైస్ ఎంపీపీ కొండూరు విజయ్ రెడ్డి ,అకేపాటి అనిలకుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు శ్రీ వరసిద్ధి వినాయక 19వ వార్షికోత్సవ వేడుకలు





**దువ్వూరు-సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన దువ్వూరులో కేసీకెనాల్ సమీపాన వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మందిరం నందు రేపు 30వ తేది శుక్రవారం 19వ వార్శికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ మహాగణపతి శ్రీలక్ష్మి నరసింహా స్వామిలకు పంచామృతాభిషేకం, తీర్ధ ప్రసాదాలు, అలాగే హోమం, మహాపూర్ణహారతి, మంగళహారతి తదితర పూజ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అలాగే సాయంత్రం 5గంటలకు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే భక్తు లకు మధ్యాహ్నాం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కావున మండలంలోని భక్తాలందరూ హాజరై స్వామివారి దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కమిటీ సభ్యులు తెలిపారు.

# అర్బన్ సీఐ సయ్యద్ హసంను సన్మానించిన జనసేన నాయకులు



**మైదుకూరు -సూర్యవాస్తవం:** మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ హసంని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులుఛార్జ్ తీసుకున్న సీఐతో చర్చిస్తూ ప్రశాంతతకు మారు పేరైనా మైదుకూరు పట్టణంలో ఎటువంటి సమస్యలు లేకుండా శాంతి భద్రతల విషయంలో రాజీ పడని మన శాసనసభ్యులు పుట్టాసుధాకర్ యాదవ్ సూచనలతో పాలనలో అలాగే జనసేన తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన సీఐ అన్ని పార్టీల సహాయ సహకారాలు వున్నప్పుడే పట్టణం ప్రశాంతంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో జనసేన నాయకులు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి, రామ గోవిందు, విశ్వేశ్వరయ్య, టీడీపీ నాయకుడు కుశెట్టి రాయుడు పాల్గొన్నారు.

# పెళ్లికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం



**మదనపల్లె క్రైమ్- సూర్య వాస్తవం :** పెళ్లికి వెళ్లి వస్తుండగా బైకు అదుపుతప్పి పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డ సంఘటన నిమ్మనపల్లె మండలంలో బుధవారం జరిగింది. ఎస్సై తిప్పే స్వామి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. వాల్మీకి పురం మండలం, బూడిద వేడుకు చెందిన దేవేంద్ర (30) పలమనేరు సమీపంలోని బైరెడ్డిపల్లిలో జరిగిన బంధువుల పెళ్లికి మంగళవారం రాత్రి వెళ్ళాడు. బుధవారం ఉదయం పెళ్లి చూసుకొని తిరిగి బైకులో ఇంటికి వస్తుండగా, మార్గ మధ్యంలోని నిమ్మనపల్లి మండలం, మర్రిబండ మలుపువద్ద బైకు అదుపు తప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి బాధితున్ని 108 వాహనంలో చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు..

# మేయర్ ఇంటి ముందు చెత్తవేయడం సరికాదు

## - ఎమ్మెల్యే, టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకుల ఫిర్యాదు

**కడప బ్యూరో- సూర్యవాస్తవం :** కడప నగర మేయర్ కె.సురేష్ బాబు ఇంటి ముందు చెత్త వేసి రభస చేయ డం సరికాదని కడప ఎంఎల్ఏ, టీడీపీ కార్య కర్తలపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకులు బుధవారం కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఫిర్యాదు చేశా రు. కడప మేయర్ సురేష్ బాబు ఇంటి వద్దకు వెళ్లి కడప ఎంఎల్ఏ ఆదేశాలతో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇంటిలోకి చెత్తను వేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కడప మేయర్ చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేశారు. మేయర్ ఇంటి ముందు చెత్తను వేసిన ఘటనలో వైసీపీ నాయ కుల ఫిర్యాదు మేరకు 14 మంది టీడీపీ నాయ కుల మీద కేసు నమోదు



కాగా చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ ఎదురు ధర్నా చేసినందుకు 14 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీని కడప నగర మేయర్ సురేష్ బాబు మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాష, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ ఆర్సీపీ కడప జిల్లా అధ్యక్షులు రవీంద్ర నాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధ, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి లు కలిసి ఫిర్యాదు చేశారు.

# కన్నుల పండుగగా తెలుగు భాషా దినోత్సవం

## - ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

**మైదుకూరు- సూర్యవాస్తవం**

తొలి తెలుగు శాసనం లభ్యమైన కలమల్ల గ్రామంలో తెలుగు భాషా దినోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించడం శుభ పరిణామం అని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన వైయస్సార్ జిల్లా సర్వోన్నతాధికారి లోతేటి శివశంకర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఆయన తెలుగు భాష మాధుర్యం తెలిసిన వారని, తెలుగు భాష పై వారికి అపారమైన పట్టుందని, అలాంటివారు మన జిల్లాకు కలెక్టర్ రావడం నిజంగా తెలుగు భాషాభిమానులందరికీ



చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఎంతోమంది విదేశీయులతో కొనియాడబడిన తీయనైన భాష మనది. సాహితీ సమరాంగణ సార్వభౌములైన శ్రీకృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అన్నారు.ఆంగ్లేయుడై ఉండి తెలుగు భాషా సేవకు అంకితమైన బ్రౌనుకు తెలుగు భాష గొప్పతనం తెలిసింది గాని తెలుగు వారమై ఉండి కూడా మనకు మన భాష పైన మమకారం లేకపోవడం శోచనీయం. మన భాష మధురమైందని,మర్యాద గలదని, విలువల గల భాషయని అన్నారు. నేడు తెలుగుకు తెగులు పట్టింది అనే మాట వాస్తవమే. దేశ దేశాలలో తెలుగు సభలు అద్భుతంగా జరుగుతున్న ఆంధ్రదేశంలో మాత్రం అంతంత జరగడం బాధాకరం. తెలుగు వారైన ప్రతి ఒక్కరు మాతృభాష అభివృద్ధికి కృషి చేయాలి. అప్పుడే మన భాషను మనం రక్షించుకోగలరని తెలిపారు.

# సబ్ జైల్లో ఉన్న వైసిపీ నేతలను పరామర్శించిన రెడ్యం





**మైదుకూరు - సూర్యవాస్తవం:** అక్రమ కేసుల్లో కమలాపురం సబ్ జైల్లో ఉన్న వైసిపీ నేతలు కల్లూరి జనార్దన్ రెడ్డి, గుండం వెంకటేశ్వర రెడ్డిలను బుధ వారం సాయంత్రం వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి పరామ ర్శించిన వారికి ధైర్యం చెప్పారు. అనంతరం వైసిపీ నేత కాశీ భట్ల సాయినాథ్ శర్మ సతీమణి కాశీబట్ల ప్రశాంతిని కమలా పురంలోని వారి స్వగృహంలో కలిసి రెడ్యం పరామర్శించి జరిగిన విషయా లను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పోలీసులు ప్రవర్తించిన తీరుపై ప్రశాంతి తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. తన భర్త సాయినాథ్ శర్మ పై అక్రమ కేసులు పెట్టి వేదించడం పట్ల ఆందోళన వ్యక్తపరిస్తూతన భర్త సాయినాథ్ శర్మ ఎలాంటి పరిస్థితుల్లో తప్పు చేయరని, ఇలాంటి పరిస్థితుల్లో నా భర్త, నా కుమారుడు మణికంఠ శర్మ, మా అనుచరులపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరమని రెడ్యంతో ఆవేదనతో బాధను వ్యక్తపరిచారు. మీకు వైసిపితో పాటు జిల్లాలోని నేతలందరూ, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని రెడ్యం భరోసా కల్పించారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలు

## - పోస్టర్స్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్




**కడప (సూర్య వాస్తవం):** కడప జిల్లా వివిధ స్వచ్ఛందం సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబరు 9 నుండి 23 వరకు మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలను కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారం ఆయన ఛాంబర్ నందు మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరించారు.. కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల కలుగు అనర్థాలపై అవగాహన కల్పిస్తూ, ర్యాలీ ద్వారా ప్రచారం చేయడంపై స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన విద్యార్థులు యువకులు చదువుకున్న చదువులను నిర్లక్ష్యం చేస్తూ విద్యను కోల్పోతూన్నారు. మత్తు పదార్థాలను సరఫరా చేసేవారు అలవాటు పడిన వారు శిక్షార్హులవుతారు. మాదకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్జె న్సస్ చట్టాలని చేసిందని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠ, జూటురు విజయ్ కుమార్, వసంత్, సూలం లక్ష్మీదేవి, శివశంకర్, అశోక్, సాయి, సరస్వతి, సుబ్బయ్య ఎన్వైకే వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు ఉచిత గర్భ కోశ నివారణ చికిత్స

## - నట్టల నివారణ మందులు పంపిణీ

## - డిఎల్ డిఏ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.రమేష్

**దువ్వూరు- సూర్యవాస్తవం :** మండలంలోని పశువులకు గర్భ కోశా నివారణ చికిత్సలు నిర్వహించినట్లు అలాగే నట్టల నివారణ మందులు తాగించినట్లు డిఎల్ డిఏ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.రమేష్, డాక్టర్ శివరామిరెడ్డిలు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రబల్లి గ్రామపంచాయతీలో బల్లక్కివారిపల్లె గ్రామంలో సర్పంచ్ మదర్ బీ అధ్యక్షతన, దువ్వూరు మండల పశువైద్యాధికారులు డాక్టర్ ఫణీంద్ర రెడ్డి, డాక్టర్ రవీంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ నివారణ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశు సంవర్ధన శాఖ సంబంధించి డిఎల్‌డిఏ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి రమేష్ డాక్టర్ శివరామిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము 1350 రూపాయలు గాను 850 రూపాయలు సబ్సిడీ పోను రైతులు 500 రూపాయలు చెల్లించి పెయిదూడ సూదులు ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశంను రైతులు ఉపయోగించుకోవాలని డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో 35 పశువులకు గర్భకోశ నివారణ చికిత్సలు, 86 జీవాలకు మరియు 40 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగిందన్నారు. 35 పశువులకు ఎముకల పొడి పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు డాక్టర్ ఫణింద్రా రెడ్డి, డాక్టర్ రవీంద్రారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బి.టి కళాశాలకు శానిటరీ నాప్కిన్స్ బ్యాంక్

**మదనపల్లె క్రైమ్- సూర్య వాస్తవం :** మదనపల్లె ప్రభుత్వ బిటి కళాశాలకు సామాజిక సేవాసంస్థ హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అబూబకర్ సిద్ధిక్ నేతృత్వంలో సానిటరీ నాప్కిన్స్ బ్యాంక్ ను



వితరణ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప ఆర్జెడి డాక్టర్ పి.బాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. కళాశాల విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ హెల్పింగ్ మైండ్స్ ద్వారా ఇవ్వడాన్ని కొనియాడారు. నెలసరి రోజుల్లో పాటించవలసిన శుభ్రతపైన, ఆ రోజుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపైన సలహాలు ఇచ్చారు. ఇందులో భాగంగా హెల్పింగ్ మైండ్స్ సంస్థ కళాశాల విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ బ్యాంకును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి, అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి, హెచ్.సి రామ్మూర్తి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ శైలజ సి.ఎస్,డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు, డాక్టర్ జి.చిన్నారెడ్డి అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## లాభాలు జేబుల్లోకి..

# వ్యర్థాలు రోడ్డుపైకి..!

- ❖ ఇదీ ప్రైవేటు గ్రానైట్ పరిశ్రమల తీరు
- ❖ క్వారీలలో మిగిలిపోయిన రాతి బండల వ్యర్థాలు
- ❖ ప్రధాన రహదారిపై పడేస్తున్న వైనం
- ❖ ప్రమాదాలకు గురవుతున్న వాహనచోదకులు
- ❖ పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు





**శాంతిపురం-సూర్య వాస్తవం:** ప్రధానంగా కుప్పం అంటే గుర్తుకొచ్చేది గ్రానైట్ వ్యాపారం, ఈ గ్రానైట్ కు దేశ విదేశాలలో మంచి గిరాకీ ఉంది. ఈ పరిశ్రమ ద్వారా సామాన్య జనం ఉపాధి పొందుతున్నారు.కానీ మరికొందరు తమ గ్రానైట్ క్వారీలలో మిగిలిన వ్యర్థాల రాళ్ల ద్వారా చిన్నచిన్న క్యూబ్స్ తయారు చేస్తుంటారు. ఇలాంటి గ్రానైట్ యార్డుల ఏర్పాటు ద్వారా సదరు కంపెనీ ప్రతినిధులు తమ లాభాలు జేబులోకి వేసుకుంటున్నా వ్యర్థాలను ఇలా రోడ్డుపైన వదిలేయడం సమంజసం కాదని స్థానికులు అంటున్నారు. సి.బండపల్లి చిన్నూరు,శోలిసెట్టిపల్లి, కోనేరు కుప్పం, రాళ్లబూదుగూరు, పిల్లిగానిపల్లి, ప్రధాన రహదారులపై రాళ్లను మలిచే ట్రిమ్మర్లు ఈ బండలను వేసుకొని చిన్న చిన్న రాళ్లు ( క్యూబ్స్) గా చేసి జీవనోపాధి పొందుతుంటారు. అ క్యూబ్స్ ద్వారా సంబంధిత పరిశ్రమ ప్రతినిధులు ఆరాళ్ళను ఎగుమతి చేస్తూ భారీగా లాభాలను గడిస్తున్నారు. ఈ రాళ్ళను రోడ్డుకు ఇరువైపులా వేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయమే కాకుండా, ద్విచక్ర వాహనదారులకు, రోడ్డుపై నడిచే వారికి ప్రమాదకరంగా మారుతున్నాయి. గతంలో పలువురు ఈ ప్రమాదాల బారిన పడి గాయాల పాలయ్యారు. ఈ గ్రానైట్ రాళ్లను లోడింగ్ చేసేందుకు రోడ్లకు ఇరువైపులా, మలుపుల వద్ద లారీలను అడ్డదిడ్డంగా నిలిపి వేస్తున్నారు. దీంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాదు పర్మిట్లలో చూపిన దానికంటే అధికంగా లారీలలో లోడింగ్ చేస్తుంటారని, లారీలు అదుపుతప్పి ప్రమాదానికి కారణం అవుతున్న ఘటనలు కోకోల్లోలు, ఇటీవల కుప్పం డిపోకు చెందిన ఒక ఆర్టీసీ బస్సు రాళ్ళబూదుగూరు పెట్రోల్ బంకు సమీపంలో ఈ గ్రానైట్ వ్యర్థాల అడ్డు కారణంగానే ప్రమాదానికి గురైంది. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపులా బండలు వేసి రోడ్డు పక్కనే రాళ్లను మలిచి ఆ వ్యర్థాలు రహదారి పక్కన చేస్తుండడం ప్రమాదానికి ప్రధాన కారణం అవుతోంది. లారీలు సామర్థ్యానికి మించి అధిక బరువుతో వెళ్లడం వలన రోడ్లు కూడా ధ్వంసం అవుతున్నాయని స్థానికులు అంటున్నారు. ద్విచక్ర వాహనాలలో వెళ్లడానికి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెప్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా వేసిన రాళ్లను తొలగించాలని, వ్యర్థాలు రహదారి పక్కన వేయకుండా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## జిల్లా సచివాలయంలో జిల్లా నిఘా.. పర్యవేక్షణ కమిటీ



**చిత్తూరు-సూర్య వాస్తవం:** జిల్లా సచివాలయంలో బుధవారం జగిరిన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్ పి మణికంఠ చందోలు, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విధ్యాధరి, పూతల పట్టు శాసనసభ్యులు కే మురళి మోహన్. వీరితో పాటు డి ఆర్ ఓ బి. పుల్లయ్య, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి రాజ్య లక్ష్మి, ఆర్డీఓలు చిన్నయ్య, మనోజ్ రెడ్డి, శ్రీనివాసులు రాజ్, వెంకట్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, డి వి ఎం సి సభ్యులు,ఎస్ సి ఎస్. టీ నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విద్యాధరి



**చిత్తూరు-సూర్యవాస్తవం:** జిల్లా సచివాలయంలోని జెసి ఛాంబర్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్‌గా జి. విద్యాధరి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## - జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎంపీలను కలిసిన నూతన కమిటీ సభ్యులు





**చిత్తూరు-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నిట్ట నిలువునా చీలింది. ఏడేళ్ల అనంతరం ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఎన్నిక చిత్తూరులో బుధవారం చేపట్టింది. అయితే ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగడంలేదని, సభ్యత్వ నమోదు, ఓటర్ల నమోదు లేకుండా హడావుడిగా ఎన్నికలకు వెళ్తున్న సంఘటనలపై జిల్లాలోని పలువురు జర్నలిస్టులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కమిటీ ఎన్నికలు వాయిదా వేయాలని ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు. చిత్తూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నిట్ట నిలువునా చీలింది. ఏడేళ్ల అనంతరం ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఎన్నిక చిత్తూరులో బుధవారం చేపట్టింది. అయితే ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగడంలేదని, సభ్యత్వ నమోదు, ఓటర్ల నమోదు లేకుండా హడావుడిగా ఎన్నికలకు వెళ్తున్న సంఘటనలపై జిల్లాలోని పలువురు జర్నలిస్టులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కమిటీ ఎన్నికలు వాయిదా వేయాలని ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యత నమోదు చేపట్టాలని జిల్లాస్థాయి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి ఎన్నికల అధికారులను నియమించి తదుపరి ఎన్నికలు చేపట్టాలని పలువురు జర్నలిస్టులు డిమాండ్ చేశారు. జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి ఎన్నికల అధికారులను నియమించి తదుపరి ఎన్నికలు చేపట్టాలని పలువురు జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

### ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా కన్వీనర్ గా కడియాల వరదరాజులు ( సూర్య దినపత్రిక ) చిత్తూరు, కో - కన్వీనర్లుగా ఆర్ చంద్ర ( వార్త ) పూతలపట్టు నియోజకవర్గం, ఎస్ సలీం ( ఎన్టీవీ ) పుంగనూరు నియోజకవర్గం, నీరజాక్షులు ఏ చిన్న ( టీవీ 9 ) గంగాధరనెల్లూరు నియోజకవర్గం, కుమార్ (హెచ్ఎంటీవీ ) కుప్పం నియోజకవర్గం, జయప్రకాష్ ( మహాన్యూస్ టీవీ ) చిత్తూరు, భాగ్యరాజ్ ( ప్రజాశక్తి ) నగరి నియోజకవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కన్వీనర్, కో - కన్వీనర్లకు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అంద జేశారు. ఎన్నికైన కమిటీ ప్రతినిధులను ఏపీడ బ్ల్యూజేఎఫ్ సభ్యులు, పాత్రికేయులు అభినందించారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**శాంతిపురం-సూర్య వాస్తవం :** శాంతిపురం మండలంలో గత నెల రోజుల నుండి కుప్పం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో రాత్రి సమయాలలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలు, చైన్ స్నాచింగ్ డెకాయిటీ రాబరీ చేస్తున్న కేసులు ఎక్కువ అవుతున్నాయి. దీంతో స్థానిక పోలీసులు వారిని కనుగొనే విషయంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ఉందని గుర్తించారు. దీంతో బుధవారం కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ జె.మల్లేష్ యాదవ్, రాళ్లబూ దుగూరు సబ్ ఇన్స్పెక్టర్ ఐ. నరేష్ రాళ్ళబుదుగురు పోలీస్ స్టేషన్లో శాంతిపురం మండల ప్రజలతో, వాణిజ్య సముదాయాల యజమానులతో సమావేశం నిర్వహించారు. వారికి సీసీ కెమెరాల ఏర్పాటు గురించి వివరించారు. అందులో భాగంగా ప్రతి ఒక్క షాప్ యజమాని తప్పనిసరిగా తన షాప్ లో సీసీ కెమెరాలు నాలుగు వైపులా ఉండేలా అమర్చుకోవాలని సూచించారు ఎవరైనా కుటుంబ సభ్యులు సుదూర ప్రాంతాలకు వెళ్ళే సమయాలలో ఇంట్లో విలువైన వస్తువులు వెంట తీసుకొని వెళ్లాలని తెలిపారు. ప్రస్తుతం ఆన్లైన్ లో తక్కువ రేటులో కూడా సీసీ కెమెరాలు లభిస్తున్నాయని, కనుక ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు .ఇటీవల కాలంలో మోటార్ సైకిల్ దొంగతనాలు ఎక్కువ అవ్వడం తో తగిన జాగ్రత్తలు పాటించాలని కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ జె.మల్లేష్ యాదవ్ రాళ్లబూదుగూరు సబ్ ఇన్స్పెక్టర్ ఐ.నరేష్ తెలిపారు ముందస్తుగా తగిన జాగ్రత్తలతో , ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు.



## జింకల గుంపు అడ్డొచ్చి రైతుకు తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్- సూర్య వాస్తవం :** జింకల గుంపు అడొచ్చి పడి ఓ రైతు తీవ్రంగా గాయపడ్డ సంఘటన బుధవారం మధ్యాహ్నం ములకలచెరువు మండ లంలో జరిగిందని ఎస్ఐ గాయత్రి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బీ.కొత్తకోట మండలం, కాండ్లమడుగు గ్రామం, కోటా ఊరుకు చెందిన రైతు ఈశ్వరయ్య55, ములకలచెరువు మండలం, పెద్దపాలెం సమీపంలో వ్యవసాయ భూమి లీజుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం పొలం వద్దకు బైకులో వెళుతుండగా, మార్గ మధ్యంలోని పెద్దపాలెం గేటు వద్ద జింకలు బైకుకు అడ్డొచ్చి పడి తీవ్రంగా గాయపడ్డాడు. అంబాధితున్ని స్థానికులు 108లో చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు.

## 1న ప్రొద్దుటూరులో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:**భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల 1న ఆదివారం ఉదయం 9:30 నిమిషాలకు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆట స్థలంలో అండర్ 18 విభాగంలో, అండర్ 20 విభాగంలో, అండర్ 23 విభాగంలో స్త్రీ, పురుషులకు 100 మీ, 200 మీ, 400 మీ, 1000 మీ, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో క్రీడలలో పోటీలు నిర్వహించబడునని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి, భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి.అహ్మర్ భాష ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చునని, ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని సెప్టెంబర్ నెల 14,15,16వ తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు లో నిర్వహించబడే స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌కు ఎంపీగా చేపడుతారని వివరించారు. ఇందులో 16 సంవత్సరములు వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనాలని, వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు/ బర్త్ సర్టిఫికేట్ తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుందని వివరించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలకై వై అహ్మర్ భాష కార్యదర్శి, భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ 9949686586, 8019880995 సంప్రదించాలని సూచించారు.

## రెవిన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి



**సిద్దవటం- సూర్యవాస్తవం :**త్వరలో జరగనున్న రెవిన్యూ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మురాషావలి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ సభల్లో రెవిన్యూ సమస్యలున్నా, 22ఏ భూములు, ఫ్రీ గోల్డ్ అఫ్ రైట్స్ కు సంబందించిన భూములు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అడంగళ్లు చదివి, ఆక్రమణలు ఉంటే తొలగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## టీ తాగుతూ ప్రజల సమస్యలు విన్న ఎమ్మెల్యే



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పత్తికొండ ప్రజలతో ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ సాయంకాలం కాలినడకతో నాలుగు స్తంభాల కోడలి నుండి మల్లికార్జున స్వామి హెూటల్ వరకు వచ్చి టీ తాగుతూ పత్తికొండ ప్రజలతో సమస్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యాం కుమార్ మాట్లాడుతూ సాయంకాలం వేల ప్రజలతో మమేకం కావాలని వారి యొక్క సమస్యలు తెలుసుకోవాలని ఉద్దేశంతో కాలినడకన మల్లికార్జున హెూటల్ కు వచ్చి టీ తాగుతూ ప్రజల సమస్యలు విన్నానన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు టిడిపి ప్రభుత్వం పై నమ్మకం కలిగేటట్లు చేయడానికి తన వంతు కృషి చేస్తానని ...ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ప్రజల సమస్యలు తీర్చుటకు అహర్నిశలు పాటుపడతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూటల్ మల్లికార్జున స్వామి, టిడిపి కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేయడం మానాలి



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేయడం మానాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రెడ్డి తులసి రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలలోనే 15 వేల కోట్లు రిజర్వ్ బ్యాంకు నుంచి అప్పులుగా తీసుకొచ్చారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పులు చేయవద్దని వివరించారు. గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ చేస్తున్నారని అనేకమార్లు ఆరోపించిన ప్రస్తుత టిడిపి ప్రభుత్వం కూడా అలాంటి పని చేయడం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. అమరావతికి సంబంధించి విభజన చట్టంలో సెక్షన్ 94 ప్రకారంగా రాజధాని కి సంబంధించి రాజ్ భవన్, సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు మిగతా ఇన్ఫ్రాస్ట్రక్చర్లకు సరిపడే నిధులు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలని చట్టం చెప్తుందన్నారు. అయితే అలా రాకుండా అప్పుగా ఇప్పించడం పై కూడా చంద్ర బాబు నాయుడు నోరు మెదపకుండా తెచ్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ప్రజలు విషజ్వరాల బారిన పడి అల్లాడుతున్నారని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో మలేరియా డెంగ్యూ జ్వరాల బారిన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

ఇందుకు పారిశుధ్యలోపమే కారణమని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు జిలాని భాష, తదితరులు పాల్గొన్నారు.

# రేపు నందమూరి బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ వేడుకలు



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** నందమూరి నటవారసుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చలనచిత్ర రంగప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆగష్టు 30 శుక్రవారం స్థానిక పొట్టిపాడు రోడ్ నందలి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర వేడుకలు నిర్వహిస్తున్నామని నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తెలిపారు. బుధవారం పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో నందమూరి బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నందమూరి అభిమాను లందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. నందమూరి యువసేవాసమితి ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి యమ్.మల్లికార్జున, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.ఎస్.సుబ్బరాజు, కడప పార్లమెంటరీ యస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, నందమూరి యువ సేవా సమితి కార్యదర్శులు సిజె. సమర, నాసారి హరీష్ పాల్గొన్నారు.

### ముందుకు సాగని

# 100 రోజుల ప్రణాళిక

**విజయవాడ-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్‌లో రెండున్నర నెలల క్రితం ఏర్పాటైన కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన, ప్రణాళికపై దృష్టి పెట్టింది. మొదటి 100 రోజుల పాలనలో గత ప్రభుత్వం కంటే భిన్నంగా చేశామని చెప్పేలా నిర్ణయాలు, కార్యాచరణ, విజయాలు ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. దీంతో ఆ మేరకు లక్ష్యాలను ఏర్పరచుకుని ఆ టార్గెట్ పై దృష్టి సారించాయి అన్ని శాఖలు.. సెప్టెంబర్ 22వ తేదీకి 100 రోజుల పూర్తికానున్నాయి. ఇక కేవలం 26 రోజుల గడువు మాత్రమే ఉండడంతో వడివడిగా 100 ప్రణాళికకు అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర ప్రజల కోటి ఆశలతో జూన్ 12వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అసహజమైన మెజారిటీ, అసాధారణమైన ఆధిక్యత దక్కించుకున్న కూటమి తమపై ప్రజల అంచనాలను నిలబెట్టుకునేందుకు పెద్ద ఎత్తున మార్పులు చేసి చూపించాలని నిర్ణయించుకుంది. ఆ మేరకు మొదటి రోజు నుంచే పక్కా ప్రణాళిక లిఖించుకుంది. మొదటి వంద రోజుల్లో పాలనలో మార్పు తెచ్చామన్న వైఖరిని అవలంభించాలని ఆదేశించింది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఎన్నికల ప్రచారంలో పదేపదే ఎత్తి చూపిన కూటమి నేతలు 100 రోజుల్లో వాటిని సరిదిద్దడంతో పాటు సాధించిన విజయాలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకుంది. ఆ మేరకు వంద రోజుల ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ఆ గమ్యాన్ని చేరే విధంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. దాంతో అన్ని శాఖలు అందుకు సన్నద్ధమై దాదాపు తమ లక్ష్యాల్ని చేరుకునే దశలో ఉన్నాయి. ఇక అందుకు గడువు కేవలం 26 రోజులు మాత్రమే ఉన్న నేపథ్యంలో వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్నాయి ప్రభుత్వ శాఖలు.వంద రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టే ప్రాధాన్య కార్యక్రమాల ప్రతిపాదనలను వివిధ శాఖలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పంపాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలకమైన హామీల అమలుకు వివిధ శాఖల ప్రతిపాదనలుపై ప్రభుత్వం కూడా పలు సూచనలు చేసింది. ముఖ్యమంత్రిగా నాలుగవసారి బాధ్యతలు తీసుకున్నాక ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నెలలుగా నిరంతరం అన్ని శాఖలను సమీక్షించారు.. సమీక్షల సమయంలోనే ఆ 100 రోజుల ప్రతిపాదనలపై దిశానిర్దేశం చేయడంతో అధికారులు శరవేగంగా ముందుకు వెళ్తున్నారు.ఈ ప్రతిపాదనలతో కీలకమైనవి ఒకసారి చూస్తే గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ, రాజధాని అమరావతిలో అసంపూర్తి నిర్మాణాల పూర్తికి చర్యలు, రాజధాని నిర్మాణం పై ప్రణాళికలు సిద్ధం చేయడం, ప్రస్తుత పరిస్థితులపై అధ్యయనం చేయించి ఎలా ముందుకు వెళ్ళాలి, ఎప్పుడు ఎక్కడనుంచి తిరిగి ప్రారంభించాలనే అంశాలను చాలా కీలకంగా తీసుకుంది ప్రభుత్వం. వీటితో పాటు వ్యవసాయ శాఖకు సంబంధించి 90 శాతం రాయితీతో బిందు సేద్య పరికరాల అందజేత, విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటన, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కు యుద్ధ ప్రాతిపదికన భూమి కేటాయింపు, తల్లిదండ్రులపై భారం లేకుండా కళాశాలలకే ఫీజు రీఎంబెర్స్మెంట్ చెల్లింపులు, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ, ఎంఎస్ఎంఈ సెక్టార్లో ఇన్సెంటివ్స్ ప్రకటనతో ఆయా శాఖల వారీగా వచ్చిన అందుకే ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే హోంమంత్రి అనిత ఉన్న స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని వంద రోజుల్లో గంజాయి నిర్మూలనకి అనేక ప్రతిపాదనలని సిద్ధం చేసుకుని అందులో భాగంగా ముందుకు వెళ్లడం కూడా జరుగుతుంది. అలాగే అమరావతి రాజధాని నిర్మాణాలకు సంబంధించి ఇప్పటికే చెన్నై, హైదరాబాద్ ఐఐటి బృందాల చేత వాటిని పరిశీలింప చేసి వాటిపై ఒక నివేదికను కూడా తెప్పించుకున్నాయి. ప్రస్తుతానికి ప్రాథమిక నివేదిక అందినప్పటికీ ప్రభుత్వం ప్రస్తుతం ఎలా ముందుకెళ్లాలన్న దానిపై ఒక ప్రణాళికని సిద్ధం చేసుకుంటుంది. డిసెంబర్ నుంచి పనులు ప్రారంభించేలా అందుకు అవసరమైన జంగిల్ క్లియరెన్స్ ని ఇప్పటికే ప్రారంభం చేసి సగం పూర్తి చేసుకుంది.. అలాగే ఉచిత ఇసుకపై ఇప్పటికే ప్రభుత్వం పాలసీ ప్రకటించింది.అలాగే 100 రోజుల్లో పూర్తి చేయాలనుకున్న మరికొన్ని శాఖల ప్రతిపాదనలు చూస్తే స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు, స్థానిక సంస్థల్లో బీసీలకు 33% రిజర్వేషన్ లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపడం, కాపు భవన్ నిర్మాణాల పూర్తికి చర్యలు, నూర్బాషా కార్పొరేషన్ ఏర్పాటు, క్రిస్టియన్ మిషనరీస్ ఆస్తుల అభివృద్ధి బోర్డు, ఎక్స్ సర్వీస్మెన్ సంక్షేమ కార్పొరేషన్, తోట చంద్రయ్య, ఇతరుల హత్యలపై విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు, అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీ చెల్లింపు, సర్పంచుల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ల వరకు గౌరవ వేతనాల పెంపు పరిశీలన, ఆశా కార్యకర్తల వేతనాలు పెంపు పరిశీలన, డిజిటల్ ఆరోగ్య కార్డుల కార్యక్రమం ప్రారంభం, గుండె వైద్య పరీక్షలు, చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు, అంబేద్కర్ విదేశీ విద్య పథకం పునరుద్ధరణ, జూనియర్ లాయర్ల స్టైఫండ్ పెంపు, శాశ్వత కుల ధ్రువపత్రాలు అందజేత, భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు, 13,326 పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు ఏర్పాటు చేసి ఉపాధి హామీ పథకం పనుల తీర్మానాలు లాంటివి ఈ 100 రోజుల ప్రణాళికలో ఉన్నాయి.వీటిలో చాలా వరకు ఇప్పటికే దాదాపుగా పూర్తి కావొచ్చాయి. ఉదాహరణకు రాష్ట్రంలోని 13326 గ్రామపంచాయతీలో ఇప్పటికే గ్రామ సభలు పూర్తిచేసి ఉపాధి పనుల తీర్మానం కూడా పూర్తయింది. అలాగే కార్పొరేషన్ ల ఏర్పాటు లాంటివి ప్రాసెస్ ప్రారంభమై తుది దశకు చేరుకున్నాయి. 26 రోజులు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో వీలైనంత త్వరలో వీటిని పూర్తి చేసి ప్రకటించడానికి శాఖలన్ని సిద్ధమవుతున్నాయి. ప్రజలు పెట్టుకున్న ఆశలు, అంచనాలు వమ్ము చేయమని ప్రభుత్వం బలంగా చెప్పే ప్రయత్నం చేస్తుంది. 100వ రోజు పెద్ద ఎత్తున వేడుకలా కార్యక్రమాలు నిర్వహించి వీటన్నిటిని ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )